# Official Spokesperson's response to media queries regarding Pakistan's proposal to reopen the Kartarpur corridor

October 03, 2020

# కర్తార్‌పూర్ కారిడార్‌ను మళ్లీ తెరవాలన్న పాకిస్థాన్ ప్రతిపాదనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 03, 2020

**కర్తార్‌పూర్ కారిడార్‌ను మళ్లీ తెరవాలన్న పాకిస్థాన్ ప్రతిపాదనపై మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందనగా అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ వెల్లడించిన అంశాలు:**

కోవిడ్-19 కల్లోలం నేపథ్యంలో ప్రయాణాలను సస్పెండ్ చేశామన్న సంగతి మీకు తెలిసిందే. హోమ్ మంత్రిత్వ శాఖ మరియు వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ సహా సంబంధిత అధికారులందరితో మేం నిరంతరం టచ్‌లోనే ఉంటున్నాం. కారిడార్‌ను తిరిగి తెరవాలన్న నిర్ణయాన్ని కోవిడ్ ప్రోటోకాల్ మరియు నియంత్రణల సడలింపునకు అనుగుణంగా తీసుకోవాల్సి ఉంటుంది.

2019 అక్టోబర్‌లో కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం గతేడాది కర్తార్‌పూర్ కారిడార్‌ను తెరిచిన సమయంలో, భక్తులు ఇబ్బంది లేకుండా సురక్షితంగా ప్రయాణించేందుకు వీలుగా బుధి రావి నదిపై వంతెన నిర్మాణం సహా అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చాలని ఇరు పక్షాలూ నిర్ణయం తీసుకున్నాయి. ఏడాది గడిచినా కూడా పాకిస్థాన్ తన వైపున వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయలేదు, మా వైపున (భారత్) వంతెన సిద్ధంగా ఉంది. పాకిస్థాన్‌తో ఒక సాంకేతిక సమావేశం కూడా జరిగింది, ఇరు బృందాలు 27 ఆగస్ట్ 2020న సమావేశమయ్యాయి. అయినప్పటికీ, పాకిస్థాన్ వైపు నుంచి మాత్రం ఎలాంటి పురోగతి లేదు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 03, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.